మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

మంగళవారం 03-02-2026
పేజీలు: 8 వెల: రూ.2/-

సంపుటి:5 సంచిక 102


విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District



## పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేధం

- బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మది మృతి
- ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు

**ఇస్లామాబాద్,-**
పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేధం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్


-మిగతా 3 లో



# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

### రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైసీపీ కుట్రలు

- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు
- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు
- లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది
- అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు
- వైకాపా కుట్రలతో టీడీపీ నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**అమరావతి,ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు.

-మిగతా 3 లో



## కావాలనే ఏపీలో అల్లర్లకు వైసీపీ కుట్ర

- శాంతిభద్రతలు సమస్య సృష్టించే పన్నాగం
- బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురందేశ్వరిల ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురంధేశ్వరిలు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్న కుట్రలు బయటపడ్డాయని అన్నారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు.

-మిగతా 3 లో



## ఇండియా పై టారీఫ్ తగ్గించిన అమెరిక

- 25% నుంచి 18 శాతానికి తగ్గింపు
- మోదీ నాకు గొప్ప స్నేహితుడు..
- భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!
- ప్రకటించిన మెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

**న్యూఢిల్లీ -**
మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడు తగ్గించి భారత్ పట్ల స్నేహహస్తం చాటుతున్నారు. ఈమధ్యే యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంతో కంగుతిన్న ట్రంప్.. వెనక్కి తగ్గారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడినట్టు పేర్కొన్న అమెరికా అధినేత మోడీ తనకు గొప్ప స్నేహితుడని అన్నారు. అంతేకాదు ఇండియాపై ప్రతీకార టారీఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నాని వెల్లడించారు.గత కొన్నిరోజులుగా భారత్‌పై పగబట్టినట్టు ప్రవర్తించిన డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చారు. అమెరికాను కాదని రష్యా, యూరోపియన్ యూనియన్‌తో

-మిగతా 3 లో

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హదరాబాద్

- బుల్లెట్ ట్రైన్ల కేటాయిపులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,- ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులనువివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు.

-మిగతా 3 లో

## అది నెయ్యే కాదు!

### రసాయనాలు, పామాయిల్‌తో లడ్డూలు: డిప్యూటీ సీఎం

- కాసుల కక్కుర్తితో నాడు వైసీపీ నేతల అపచారం
- ఇప్పుడేమో బొంకుతున్నారు
- వారంటే వ్యక్తిగత వైరం లేదు వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య
- మళ్లీ మేమొస్తే అంటూ బెదిరిస్తున్నారు
- 11 స్థానాలకు పడిపోయినా.. వాళ్ల ప్రవర్తనలో మార్పు రాలేదు
- నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నందుకే ఇవాళ దాడులు
- అయితే హింసను ఏ పార్టీ సమర్థించదు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని చంద్రబాబు కూడా చెబుతున్నారు
- జనసేన జనరల్ బాడీ భేటీలో పవన్



**అమరావతి, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
జగన్ పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చిందని జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారుచేసిన మిశ్రమంతో లడ్డూలుచేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర కమిటీ సభ్యులతో సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారం చేశారని విమర్శించారు.

-మిగతా 3 లో

# రాహుల్ VS రాజ్‌నాథ్

### లోక్ సభలో మాటల యుద్ధం

- లద్దక్, డోక్లపై ప్రశ్నించిన రాహుల్
- మాజీ ఆర్మీ చీఫ్ బుక్ లోని అంశాలు ప్రస్తావించిన రాహుల్
- పబ్లిష్ కాని బుక్ పేరు ప్రస్తావించొద్దన్న రాజ్ నాథ్ సింగ్
- దేశభద్రతపైనే మాట్లాడుతున్న విపక్ష నేత
- అభ్యంతరం వ్యక్తం చేసిన అమిత్ షా

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను రాహుల్ గాంధీ) పార్లమెంట్‌లో ప్రస్తావించారు. దీంతో లోక్‌సభలో రగడ నెలకొన్నది. ప్రచురణ కాని పుస్తకం నుంచి రాహుల్ వ్యాఖ్యలు చేస్తున్నారని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. కేంద్ర బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. అయితే చైనా అంశంపై మాజీ ఆర్మీ చీఫ్

-మిగతా 3 లో





## బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్


- ఒకటి డబ్బా ఇంజిన్..
- ఇంకోటి రిపేర్ ఇంజిన్..
- తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్
- డీఎంకేను అడ్డుకునే సత్తా ఒక్క టీవీకేకు మాత్రమే ఉంది

**న్యూఢిల్లీ**
తమిళనాడులో అధికార డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ అన్నారు. బీజేపీ డబ్బా ఇంజిన్ అయితే, డీఎంకే రిపేర్ ఇంజిన్ అన్నారు. తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్ అంటూ చెప్పుకొచ్చారు. పార్టీ మూడో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడారు.ఈ సందర్భంగా తమ పార్టీ తమిళుల కన్నీళ్లు తుడుస్తుందని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో విజయ్ మాట్లాడారు. “అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్.. ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు. మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం. అన్నీ పొత్తులో ఉండే పార్టీలే. తమిళనాడులో డీఎంకేను అడ్డుకునే సత్తా ఒక్క టీవీకేకు మాత్రమే ఉంది.

-మిగతా 3 లో

## కులం కాదు.. గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరపున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు

-మిగతా 3 లో

## ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

- వంగవీటి రంగాతో అంబటికి పోలికా
- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురంధేశ్వరిలు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్న కుట్రలు బయటపడ్డాయని అన్నారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. మూడు రోజుల

-మిగతా 3 లో

# పాకిస్తాన్ నుంచి వచ్చిన దళితులకు ఇండ్లు ఇవ్వాల్సిందే..

**న్యూఢిల్లీ :-ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
పాకిస్తాన్ నుంచి వలస వచ్చి, ఇక్కడే ఉండిపోయిన హిందూ దళితులకు ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పాకిస్తాన్ నుంచి కొంతకాలం క్రితం వలస వచ్చిన దళిత హిందువులు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ముఖ్యంగా మజ్ను కా తిలా ప్రాంతంలోని, సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద ఎక్కువగా నివసిస్తున్నారు. అయితే, వీరి నివాసాలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆక్రమణల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుండటంతో నిత్యం భయంతో బతుకుతున్నారు. ఈ నేపథ్యంలో వీరికి భారత ప్రభుత్వం పౌరసత్వం కల్పించడంతోపాటు, ఇండ్లు మంజూరు చేసేలా ఆదేశించాలని కోరుతూ




సుప్రీంలో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా కీలక ఆదేశాలిచ్చింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. పాక్ నుంచి వచ్చిన హిందూ దళితులకు కేవలం భారత పౌరసత్వం ఇస్తే సరిపోదని, గౌరవంగా బతికేలా ఇండ్లు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే, ఇతర పునరావాస చర్యలకు కూడా కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి నాలుగు వారాల్లోగా సమాధానం తెలపాలని సూచించింది. అలాగే, ఆక్రమణల తొలగింపు లేదా అభివృద్ధి పనుల కోసం నివాసాల్ని తొలగిస్తే దళితులు ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది. వీరి నివాసాల తొలగింపును ఆపేయాలని సూచించింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 250 కుటుంబాలు పాక్ నుంచి వచ్చి జీవిస్తున్నాయి. దాదాపు వెయ్యి మంది వరకు దళితులు ఉంటారని అంచనా. కొన్నేళ్లుగా ఉంటున్న వీరికి సరైన జీవన భద్రత లేకుండా పోయింది.

# 25 శాతం తగ్గనున్న పదో తరగతి సిలబస్..

**వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు చేయనున్న కేరళ**

**న్యూఢిల్లీ :ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
విద్యారంగంలో ముందుండే రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్న కేరళ.. మరో కీలక మార్పు దిశగా అడుగులేయబోతుంది. పదో తరగతి విద్యార్థులపై అకడమిక్ భారాన్ని తగ్గించేందుకు 25 శాతం సిలబస్ తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేరళలోని కొల్లాంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి వి.శివకుట్టి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలవుతుందని ఆయన వెల్లడించారు. విద్యార్థులపై ప్రస్తుతం సిలబస్ ఎక్కువగా ఉండటంతో ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సిలబస్ తగ్గించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడి ప్రభుత్వాన్ని చాలాకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నిపుణుల సూచన



మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి సిలబస్‌ను 25 శాతం తగ్గించనున్నారు. ఇందుకు సంబంధిత కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిలబస్‌లో 25 శాతం తగ్గుతుందని, అయితే, కంటెంట్ మాత్రం మారకుండా చూసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని, ఒత్తిడి తగ్గించాలనే లక్ష్యంతోనే, విశాల దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, స్టూడెంట్ ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ అందిస్తామన్నారు. మరోవైపు సిలబస్ తగ్గించడం ద్వారా విద్యావ్యవస్థ బలహీనమవుతుందంటూ, ప్రమాణాలు దెబ్బతింటాయంటూ కొందరు నిపుణులు, పేరెంట్స్ చేస్తున్న వాదనను మంత్రి తప్పుబట్టారు. అలాంటి వాదనలో నిజం లేదని, ఏ సిలబస్ తొలగించినా జాగ్రత్తగా, బాధ్యతగా చేస్తామన్నారు. సిలబస్‌లోని కీలక, మూల అంశాల్ని తొలగించబోమన్నారు. అయితే, ప్రతి స్థాయిలో ఏ అంశం మరోసారి రాకుండా చేయడం ద్వారా సిలబస్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల పిల్లలపై పరీక్షల ఒత్తిడి తగ్గుతుందని వ్యాఖ్యానించారు.

# మతమార్పిడి నిరోధక చట్టాలపై కేంద్రం, 12 రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ :ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
మతమార్పిడి నిరోధక చట్టాలను అమలు చేస్తున్న దేశంలోని 12 రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. హిమాచల్‌ప్రదేశ్, ఒడిషా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, అరుణాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు, అలాగే, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. మత మార్పిడి నిరోధక చట్టాలతో మైనార్టీలపై హింసాత్మక చర్యలు పెరుగుతున్నాయని క్రైస్తవ సంఘాలు దాఖలు చేసిన పిటిషన్ విచారణలో భాగంగా ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఈ



చట్టాలు కొన్ని నిఘా గ్రూపులు చర్య తీసుకోవడానికి ప్రోత్సహించే విధంగా రూపొందించారని, ఒక వ్యక్తిపై ఎటువంటి అరోపణలు లేకపోయినా, ఎవరైనా ఫిర్యాదు చేస్తారని, ఆ వ్యక్తిని అరెస్టు చేస్తారని పిటిషనర్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చస్ ఇన్ ఇండియా (ఎన్‌సిసిఐ) తరుపున సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని సుప్రీంకోర్టును కోరారు. కేంద్రం తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ పిటిషనర్ చేసిన వ్యాఖ్యలు నిజమైనవి కావని తెలిపారు. ఈ ఆరోపణలకు ప్రభుత్వం వద్ద సమాధానాలు ఉన్నాయని తెలిపారు. కొన్ని కోర్టుల్లో ఈ చట్టాలపై వేసిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీంతో సిజెఐ సూర్యకాంత్, మరో ఇద్దరు జడ్జీలతో కూడిన ధర్మాసనం కేంద్రం, 12 రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. పాత పిటిషన్లతో కలిసి కొత్త పిటిషన్లను విచారిస్తామని తెలిపింది.

# 150కు పైగా కాకులు మృతి

**బర్డ్ ఫ్లూ నిర్ధారణ, హెచ్చరిక జారీ**

**పాట్నా ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
ఒక ప్రాంతంలో సుమారు 150కుపైగా కాకులు మరణించాయి. నామూనాలు సేకరించి ల్యాబ్స్‌కు పంపారు. బర్డ్ ఫ్లూ కారణంగా ఆ కాకుల చనిపోయినట్లు నిర్ధారణ అయింది. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. స్థానికులకు హెచ్చరికలు జారీ చేసింది. బీహార్‌లోని భాగల్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 11న నౌగాచియా సబ్‌డివిజన్‌లో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన వారు వందలాది కాకులు మరణించడాన్ని గమనించారు. ఇతర పక్షులు కూడా అలాంటి స్థితిలో ఉండటం చూశారు. ఆందోళన చెందిన స్థానికులు అధికారులకు సమాచారం




ఇచ్చారు. కాగా, అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరణించిన పక్షులను సురక్షితంగా తొలగించారు. అటవీ, పశు సంవర్ధక శాఖల సంయుక్త బృందం కలిసి సీరం నమూనాలు సేకరించారు. పరీక్ష కోసం పాట్నా, భోపాల్‌లోని ఉన్నత స్థాయి ప్రయోగశాలలకు పంపారు. బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా ఆ కాకులు మరణించినట్లు నిర్ధారణ అయ్యింది. మరోవైపు భాగల్పూర్ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభావిత జోన్ పరిధిలోని 10 కిలోమీటర్ల వరకు శానిటైజేషన్ డ్రైవ్ చేపట్టింది. చుట్టుపక్కల ప్రాంతంలోని కోళ్ల ఫారాల నుంచి నమూనాలను సేకరిస్తున్నారు. బర్డ్ ఫ్లూపై నిఘా, పర్యవేక్షణను ముమ్మరం చేశారు. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు తెలిపారు. అనారోగ్యం చెందిన లేదా మరణించిన పక్షులను తాకవద్దని సూచించారు. పక్షుల మరణాలు గుర్తించిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. బర్డ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు.

# ప్లాట్ల కేటాయింపు కేసులో షేక్ హసీనాకు పదేళ్ల జైలుశిక్ష




**ఢాకా: ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు పదేళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు. ఆమె మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్దిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్దిక్, అజ్మీనా సిద్దిక్‌లకు కూడా రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో శిక్ష పడింది. రాజుక్ న్యూ టౌన్ ప్రాజెక్టుకు సంబంధం ఉన్న ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో అవినీతి జరిగినట్లు షేక్ హసీనాతో పాటు ఆమె బంధువులపై ఎఫ్ఐఆర్ బుక్ చేశారు. ఢాకాలోని కోర్టు-4కు చెందిన ప్రత్యేక జడ్జీ రాబిల్ ఆలమ్ ఇవాళ ఆ కేసులో తీర్పును వెలువరించారు. ఒక్కొక్క కేసులో అయిదేళ్ల చొప్పున, మొత్తంగా హసీనాకు పదేళ్ల జైలుశిక్షను ఖరారు చేశారు. తులిప్ సిద్దిక్‌కు నాలుగేళ్లు, ఇక హసీనా మేనకోడళ్లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల శిక్షను వేశారు. ఈ కేసులో సరెండర్ అయిన రాజుక్ సభ్యుడు ఖుర్షీద్ ఆలమ్‌కు ఏడాది జైలుశిక్ష విధించారు. నిందితులు అందరికీ లక్ష జరిమానా విధించారు. ఒకవేళ కట్టలేని పక్షంలో అదనంగా ఆర్నెళ్లు జైలు జీవితాన్ని అనుభవించాలి. హసీనాకు శిక్ష పడిన విషయాన్ని ఏసీసీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తారిక్ ఇస్లామ్ ఖాన్ మనిముల్ హసన్ లిపన్ కన్ఫర్మ్ చేశారు.

# లంచం కేసులో చైనా మాజీ మంత్రికి జీవిత ఖైదు



**బీజింగ్ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
: లంచం కేసులో చైనా న్యాయ శాఖ మాజీ మంత్రి టాంగ్ యిజున్ జీవిత ఖైదు విధించారు. ఈ విషయాన్ని చైనా జాతీయ టివి సిసిటివి సోమవారం వెల్లడించింది. 2006 నుంచి 2022 మధ్యకాలంలో టాంగ్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ లంచాలు స్వీకరించాడని, 137 మిలియన్ యువాన్ల కంటే ఎక్కువ విలువైన ఆస్థులను కూడబెట్టారని ఫుజియాన్ ప్రావిన్స్‌లోని జియామెన్ ఇంటర్మీడియట్ పీపుల్స్ కోర్టు నిర్ధారించింది. టాంగ్ భారీ మొత్తంలో లంచాలు స్వీకరించాడని, ఇది ప్రభుత్వ, ప్రజా ప్రయోజనాలకు తీవ్రమైన నష్టాలను కలిగించిందని కోర్టు పేర్కొంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక పోరాటంలో ముందుకు సాగుతున్న సమయంలో ఈ తీర్పు రావడం గమనార్హం. 64 ఏళ్ల టాంగ్ 30 ఏళ్లకు పై నుంచి రాజకీయ జీవితంలో ఉన్నారు. న్యాయశాఖ మంత్రిగా పని చేయడానికి ముందు లియోనింగ్ ప్రావిన్స్ గవర్నర్‌గానూ పని చేశారు. 2024 ఏప్రిల్ నుంచి ఇతనిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఆ ఏడాది చివర్లోనే కమ్యూనిస్టు పార్టీ నుంచి ఆయన్ను బహిష్కరించారు.


# బంగ్లాదేశ్‌లో బందీగా ఉన్న ఏపీ మత్స్యకారుల విడుదల



**న్యూఢిల్లీ :-ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
సరిహద్దు దాటారనే ఆరోపణలతో గత ఆరు నెలలుగా బంగ్లాదేశ్ జైలులో ఉన్న ఏపీ మత్స్యకారులు విడుదలై సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. గత అక్టోబర్‌లో తొమ్మిది మంది మత్స్యకారులు వేటకు వెళ్లి బంగ్లాదేశ్ సరిహద్దు దాటారు. దీంతో అక్కడి నేవీ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి బాగర్‌హాట్ జైలుకు పంపారు. బాధిత కుటుంబ సభ్యుల వినతుల మేరకు భారత దౌత్య అధికారులు బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదిపులు జరిపారు. ఎట్టకేలాగు ఇరుదేశాల అధికారుల సంప్రదింపుల అనంతరం ఇండియన్ కోస్ట్‌గార్డ్ పర్యవేక్షణలో మత్స్యకారులను విశాఖకు తరలించి స్థానిక పోలీసులకు అప్పగించారు. బంగ్లా బందీలో మత్స్యకారులను విడిపించినందుకు భారత ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేధం

మొదటి తరువాయి



దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

# ఇండియా పై టారీఫ్ తగ్గించిన అమెరిక

మొదటి తరువాయి

ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారించిన ఇండియాను వదులుకోవద్దని భావించిన ఆయన మనసు మార్చుకున్నారు.'ఈరోజు ఉదయం భారత ప్రధాని మోడీతో మాట్లాడడాన్ని గౌరవంగా భావిస్తున్నా. మోడీ నాకు గొప్ప స్నేహితుడు. భారతదేశంలో శక్తివంతమైన నాయకుడు ఆయన. వాణిజ్యం, ఉక్రెయిన్ -- రష్యా యుద్ధాన్ని ముగించడం.. ఇలా మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. ఈ సందర్భంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు నిలిపివేసేందుకు మోడీ అంగీకరించారు. ఇకపై అమెరికా నుంచి.. వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయనున్నారు' అని ట్రుత్‌లో ట్రంప్ రాసుకొచ్చారు.

# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హదరాబాద్

మొదటి తరువాయి

అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ - బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ - చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ - పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026-27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్

మొదటి తరువాయి

మూడు లేదా నాలుగు ఫ్రంట్లు ఏర్పడ్డా టీవీకే విజయం సాధిస్తుంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఎంజీఆర్‌ను అవమానించారు. అది కొందరు చేసే పని. మమల్ని విమర్శించినా వాళ్లను విమర్శించినట్లే. మేం డీఎంకే ప్రశ్నిస్తాం. వ్యతిరేకిస్తాం. టీవీకేకు ఒంటరిగానే గెలిచే సత్తా ఉంది" అని విజయ్ అన్నారు. తమిళనాడులో వచ్చే ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ పోటీలో టీవీకే ఒంటరిగా వెళ్తుందా లేక పొత్తుతో వెళ్తుందా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఏఐఏడీఎంకేతో పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అందుకే విజయ్.. ఆ పార్టీపై పెద్దగా విమర్శలు చేయడం లేదు. బీజేపీ, డీఎంకేపై మాత్రమే విమర్శలు చేస్తున్నారు.

# కావాలనే ఏపీలో అల్లర్లకు వైసీపీ కుట్ర

మొదటి తరువాయి

అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ÷ర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బ్జడెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బ్జడెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి వ్యాఖ్యలున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు తల్లిని అవమానించే విధంగా అంబటి మాట్లాడారని ఆగ్రహించారు. మహిళా లోకం కూడా ఆయన వ్యాఖ్యలను సహించదని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను సభ్యసమాజం గర్హిస్తుందన్నారు.

# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

మొదటి తరువాయి

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ూజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో



జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమనితెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అది నెయ్యే కాదు!

మొదటి తరువాయి

'నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్దీ కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె కూడా దొరకదు. అలాంటింది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది? అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతా చేసి ఇప్పుడు బొంకులు మాట్లాడుతున్నారు. వైసీపీ చేసిన అపచారాలను ప్రజల్లోకి మనం బలంగా తీసుకెళ్లాలి' అని నిర్దేశించారు. వైసీపీ నేతలంటే తనకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదని స్పష్టం చేశారు. 'వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య. ఇళ్లలోకి వస్తాం.. దాడులు చేస్తాం.. నరికేస్తామంటూ నోటికొచ్చినట్లు మాట్లాడతారు. వాళ్ల భాష సరిగా లేని కారణంగానే ఈ రోజు దాడులు జరుగుతున్నాయి. దాడులను, హింసను ఏ రాజకీయ పార్టీ సమర్థించదు. సీఎం చంద్రబాబు కూడా చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని పదేపదే చెబుతున్నారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. మరో 15 ఏళ్లు కూటమి అధికారానికి ఢోకా లేదు. ప్రజలు చాలా తెలివైనోళ్లు, బాగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు' అని స్పష్టం చేశారు. జనసేన ఒక కులానికో, కుటుంబానికో చెందిన పార్టీ కాదన్నారు. ఒక కులం మీద ఆధారపడి పుట్టిన పార్టీలు ఎక్కువ కాలం నిలబడవని చెప్పారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి 32 మందితో క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. పార్లమెంటులో మహిళలకు 33శాతం కోటా కల్పిస్తూ చట్టం చేశారని, మన పార్టీలోనూ మహిళల నాయకత్వం పెరగాలని సూచించారు.

రెండు తీర్మానాలకు ఆమోదం..

వైసీపీ హయాంలో సింథటిక్ నెయ్యి తయారు చేసి, లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసిన మహాపచారంపై శాసనసభలో చర్చించాలని.. సిట్ నివేదికలోని వాస్తవాలు తెలియజెప్పే కార్యక్రమాన్ని జనసేన పక్షాన చేపట్టాలని జనరల్‌బాడీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. భారత భవిష్యత్ శక్తిని ఆవిష్కరించే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. వైసీపీ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేలా ప్రజలకు వివరిస్తామన్నారు. పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీని పునర్వ్యవస్థీకరిస్తున్నామని చెప్పా రు. మార్చి 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం నాటికి సభ్యత్వనమోదు పూర్తి చేస్తామన్నారు. అరవ శ్రీధర్ వ్యవహారంపైనా చర్చించామని, కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయనిచెప్పారు.

# రాహుల్ VS రాజ్‌నాథ్

మొదటి తరువాయి

నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఓ మ్యాగజైన్‌లో ప్రచురించిన పేజీలను ఆయన సభలో చూపించారు. తన వాదనను నిజం చేసే రీతిలో ఆ ప్రస్తావన ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను అధికార పక్షం వ్యతిరేకించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని.. ఇంతకీ రాహుల్ చెప్పున్న ఆ బుక్ పబ్లిష్ అయ్యిందా లేదా అని ప్రశ్నించారు.హౌజ్ రూల్స్‌ను రాహుల్ గాంధీ ఉల్లంఘించినట్లు రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రచరణ జరగని పుస్తకాన్ని ఉద్దేశిస్తూ ఎలా వ్యాఖ్యానిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆ పుస్తకంలో ఎంత వాస్తవం ఉందో ఎలా తెలుస్తుందని ఆయన అన్నారు. ఆ సమయంలో రాహుల్, రాజ్‌నాథ్ మధ్య వాగ్వాదం జరిగింది. చాలా విశ్వసనీయ సమాచారాన్ని తాను ప్రస్తావిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. అయితే ఏ పుస్తకం నుంచి ఆ వ్యాఖ్యలను తీసుకున్నారో.. ఆ పుస్తకాన్ని సభలో ప్రవేశపెట్టాలని రాజ్‌నాథ్ డిమాండ చేశారు. ప్రతిపక్ష పక్ష నేత రాహుల్ ఆ బుక్‌ను సభలో ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి అండగా అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. చైనా అంశంపై చర్చించేందుకు రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అఖిలేశ్ కోరారు. చైనా అంశం చాలా సున్నితమైందని, సభలో ఆ అంశంపై సీరియస్‌గా చర్చ జరగాలన్నారు. జాతీయ భద్రత, విదేశీ విధానంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేతను అడ్డుకోరాదన్నారు. సభా వ్యవహారాలు సాగుతున్న సమయంలో మ్యాగిజైన్ లేదా వార్తాపత్రికల ఆర్టికల్స్‌ను సభ్యులు ప్రస్తావించరాదు అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే ఇండో-చైనా సంబంధాలపై మాట్లాడే హక్కు తనకు ఉందని, ఏ నిబంధనలు తనను అడ్డుకోలేవని రాహుల్ గాంధీ అన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడేందుకు ఏం రూల్స్ అడ్డు ఉన్నాయో చెప్పాలని రాహుల్ స్పీకర్‌ను కోరారు.

# ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

మొదటి తరువాయి

నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ÷ర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బ్జడెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బ్జడెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి వ్యాఖ్యలున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు తల్లిని అవమానించే విధంగా అంబటి మాట్లాడారని ఆగ్రహించారు. మహిళా లోకం కూడా ఆయన వ్యాఖ్యలను సహించదని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను సభ్యసమాజం గర్హిస్తుందన్నారు.

# కులం కాదు.. గుణం చూసి ఓటేయండి

మొదటి తరువాయి

వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు.

# సంపాదకీయం

## మసిపూసి మారేడుకాయ !




మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడంలేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# సోనమ్ వాంగ్ చుక్ యువతను రెచ్చగొడుతున్నాడు.

### సోనమ్ అరెస్టుపై సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):** విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ స్థానిక యువతను రెచ్చగొట్టి, దేశాన్ని హింసాత్మకంగా మార్చాలనుకుంటున్నాడని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు సోనమ్ వాంగ్ చుక్‌ను నిర్బంధించడంపై కేంద్రం సుప్రీంకోర్టులో తన వాదన వినిపించింది. ఆయనను నిర్బంధంలో ఉంచడాన్ని కేంద్రం సమర్థించుకుంది. లధాక్ ప్రాంతానికి చెందిన వాంగ్‌చుక్ కొంతకాలంగా సభలు, సందేశాల ద్వారా అక్కడి యువతను రెచ్చగొడుతున్నాడు.భారత్, చైనా సరిహద్దులో ఉన్న లధాక్ ప్రాంతం దేశ రక్షణకు ఎంత కీలకమో తెలిసిందే. చైనా దాడులు వంటి అంశాల వల్ల అక్కడి పరిస్తితి కాస్త భిన్నంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలు ఎవరితో కలిసి ఉండాలో నిర్ణయించుకునే హక్కు ఉంటుందని సోనమ్ వాంగ్ చుక్ అంటున్నారు. ఏ ప్రాంతానికైనా ఎవరితో కలిసుండాలో నిర్ణయించుకునే హక్కు ఉంటుందని, అందుకోసం స్థానిక ప్రజలతో ప్రజాభిప్రాయసేకరణ చేయాలని, రెఫరెండం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక యువతను రెచ్చగొడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనను నిర్బంధించినట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. వాంగ్ చుక్ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ప్రసన్న బి వరాలేతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. దీనిపై ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దేశంపై వాంగ్ చుక్ విషం కక్కడాన్ని సమర్థించబోమన్నారు. సున్నిత ప్రాంతమైన లధాక్ దేశ రక్షణకు చాలా కీలకం అని, అలాంటి ప్రాంతాన్ని విడగొట్టాలనే ఆయన ప్రయత్నాలు మంచివి కావని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆయన నేపాల్, బంగ్లాదేశ్ తరహాలో మార్చాలనుకుంటున్నారని, అశాంతి రేపాలని భావిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. యువతను ఆత్మాహుతి వైపు నడిపేలా ఆయన చర్యలున్నాయన్నారు. ఈ విషయాలపై తగిన ఆధారాల్ని కోర్టుకు సమర్పించామని కూడా తుషార్ మెహతా గుర్తు చేశారు. సోనమ్ వాంగ్ చుక్‌ను జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద గత ఏడాది సెప్టెంబర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడు రాజస్థాన్, జోధ్‌పూర్‌లోని సెంట్రల్ జైలులో ఉన్నారు.

# 'సర్'పై ఫిర్యాదు చేసేందుకు ఈసీని కలిసిన మమత..


### అవమానించారంటూ ఆగ్రహం



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):** : పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల సంఘం 'సర్' పేరిట ఓటర్ల రివ్యూ చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, సర్ ద్వారా కలిగిన నష్టంపై వివరించేందుకు, ఫిర్యాదు చేసేందుకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. అక్కడ సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఆయన తమ మాటల్ని వినలేదని, తమను అవమానించారని మమతా బెనర్జీ ఆరోపించారు.ఈ సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'సర్' వల్ల పశ్చిమ బెంగాల్‌లో చాలా కుటుంబాలు ఇబ్బందిపడ్డాయనేది మమత వాదన. కొందరు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేకపోవడంతో ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయారు. ఇంకొందరి ఓట్లు రకరకాల కారణాల వల్ల తొలగించారు. ఈ అంశంపై ఫిర్యాదు చేసేందుకు మమత.. తన టీఎంసీ ఎమ్మెల్యేలతో కలిసి డిల్లీలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయానికి సోమవారం వెళ్లారు. అక్కడ సీఈసీకి పరిస్థితి వివరించేందుకు ప్రయత్నించగా.. ఆయన పట్టించుకోలేదని మమత అన్నారు. తమను అవమానించడంతో బయటకు వచ్చినట్లు ఆమె మీడియాకు తెలిపారు. అయితే, మమత చేసిన ఆరోపణలను ఈసీ వర్గాలు ఖండించాయి. టీఎంసీ ఎమ్మెల్యేలు తమతో అనుచితంగా ప్రవర్తించారని, సీఈసీ చెప్పేది వినిపించుకోలేదని అధికారులు తెలిపారు. ఈ అంశంపై బీజేపీ కూడా స్పందించింది. మమతా బెనర్జీది అంతా డ్రామా అంటూ కొట్టిపారేసింది. బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ మమతపై విమర్శలు గుప్పించారు. గంటసేపు ఈసీ ఆఫీసులో ఉండి, మాట్లాడి, సమావేశాన్ని బహిష్కరించానని చెప్పడం ఏంటని ఆయన విమర్శించారు. లోపల జరిగిందొకటి.. బయట మమత చెప్పిందొకటి అన్నారు. డ్రామా నడిపారని, పోలీసుల్ని ఇందులోకి లాగడం సరికాదని సూచించారు. మరోవైపు మమత ప్రశ్నలకు సీఈసీ సరిగ్గానే స్పందించారని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# ఏఐని శాసించే గణితం

-కృత్రిమ మేధస్సుకు పునాది మ్యాథ్స్
-అది మన ఆలోచనా శక్తిని పెంపొందిస్తుంది
-తరగతుల్లో బోధనా విధానం మారాలి
-ఏఐని ఒక ప్రత్యామ్నాయంగా మార్చొద్దు
-మేధావులు, నిపుణుల వెల్లడి



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):** ప్రస్తుతం ప్రపంచంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతున్నది. దీంతో మనుషులకు గణితం అవసరం తగ్గిపోతుందన్న భావన పెరిగిపోతున్నది. కానీ వాస్తవానికి ఏఐ ఎంత తెలివిగా మారుతున్నదో.. మనుషులు అంతకంటే లోతుగా గణితాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు చెప్తున్నారు. ఏఐకి ప్రాణం పోసేది గణితమే కాబట్టి దాని ప్రాధాన్యతను గుర్తించాలని వారు చెప్తున్నారు.

**ఏఐకి మూలం గణితమే**

ఏఐ అనేది ఒక్కసారిగా పుట్టిన సాంకేతికత కాదని నిపుణులు చెప్తున్నారు. అది గణిత నమూనాలు, సమీకరణాలు, అల్గారిథమ్‌పై ఆధారపడి ఎదిగిందని అంటున్నారు. "యంత్రాలు చూడటం, అనువదించడం, అంచనా వేయడం, నేర్చుకోవడం... ఇలా ఇవన్నీ గణిత సూత్రాల ద్వారానే సాధ్యమయ్యాయి. దీనిని బట్టి మనకు అర్థమయ్యేది ఏమిటంటే.. గణితం లేకుండా ఏఐ అసలు ఉండదు" అని నిపుణులు గణితం ప్రాధాన్యతను వివరిస్తున్నారు.

**ఆలోచనా శక్తిని పదును పెట్టే గణితం**

ఏఐ.. గణితంతో తెలివిగా మారితే.. మనుషులు గణిత ఆలోచనలతో చురుకుగా మారుతారని నిపుణులు చెప్తున్నారు. పిల్లలు కేవలం ఫార్ములాలు గుర్తు పెట్టుకోవడం కాకుండా.. అసలు ఎందుకు ఆ ఫార్ములా పని చేస్తుందో అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. దీని వల్ల తర్కశక్తి, నమూనాలను గుర్తించే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చెందుతాయని అంటున్నారు. ఇవే నైపుణ్యాలు ఏఐ అల్గారిథంలను రూపొందించడానికి, విశ్లేషించడానికి అవసరమనే విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

**బోధనా విధానం మారాలి**

ప్రస్తుత ఏఐ యుగంలో తరగతి గదుల్లో సాగుతున్న గణిత బోధన పాత పద్ధతుల్లో సాగితే సరిపోదని మేధావులు, నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటి అవసరం బట్టిపట్టడం కాదనీ, భావనాత్మక అవగాహన, వాస్తవ జీవితంతో గణితాన్ని అనుసంధానం చేయడం, సమస్యలను చిన్న దశలుగా విభజించి పరిష్కరించడం వంటివి చేయాలని వారు చెప్తున్నారు. ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్, లీనియర్ ఆల్జీబ్రా, కాలుక్యులస్ వంటి అంశాలకు పాఠ్యాంశాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇవన్నీ అడ్డంకులు కావనీ, ఏఐ వ్యవస్థలకు పునాది అని వారు చెప్తున్నారు.

**ఏఐ అంటే షార్ట్‌కట్ కాకూడదు**

ఏఐని విద్యలో ఉపయోగించాలి కానీ దాన్ని షార్ట్‌కట్‌గా మార్చకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏఐ ట్యూటర్లు సాధారణ అభ్యాసాన్ని చూసుకుంటే.. ఉపాధ్యాయులు తర్కం, చర్చ, సృజనాత్మక ఆలోచనలపై దృష్టి పెట్టగలరని వారు చెప్తున్నారు. సరైన ప్రశ్నలు అడగడం, సమస్యలను స్పష్టంగా నిర్వచించడమే భవిష్యత్తులో ముఖ్యమైన నైపుణ్యాలని అంటున్నారు. ఇది గణిత స్పష్టత, తార్కిక ఆలోచనల వల్లే సాధ్యమని వివరిస్తున్నారు.

**గణితం అంటే ఆలోచించే ఒక భాష**

పిల్లలు తమ ఆలోచనలను క్రమబద్ధంగా చెప్పడం, దశలవారీగా సమస్యలను పరిష్కరించడం నేర్చుకుంటే... వారు ఏఐతో మారిపోరనీ, ఏఐనే నడిపించే నాయకులవుతారని నిపుణులు చెప్తున్నారు. గణితం అంటే సంఖ్యలు కావనీ, అది ఆలోచించే ఒక భాష అని అంటున్నారు. ఏఐ మన సాధనాలను మార్చవచ్చు కానీ మన అవగాహనకు రూపం ఇచ్చేది గణితమేనని వారు చెప్తున్నారు. ఏఐ తెలివిగా మారుతున్న కొద్దీ.. మనుషులకు గణితంతో ఉన్న సంబంధం మరింత లోతుగా మారాలని సూచిస్తున్నారు. పిల్లలకు నమూనాలు చూడటం, ఫలితాలను ప్రశ్నించడం, అవకాశాలను అన్వేషించడం నేర్పితే.. వారు ఏఐని మించి భవిష్యత్తుకు ఒక చక్కని రూపాన్ని ఇవ్వగలరని మేధావులు, నిపుణులు చెప్తున్నారు.

# కార్యకర్తలే పార్టీకి ప్రాణవాయువు

**- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**-పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని పిలుపు**
**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి**



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 02 (డ్రీమ్ టైమ్స్)**
పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం, ప్రాణవాయువు అని, నంద్యాల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి నడిపించిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత అభిరుచి మధు



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 02 (డ్రీమ్ టైమ్స్):**
నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు కీలక రాజకీయ అంశాలు, తాజా పరిణామాలపై వారు చర్చించుకున్నారు. మిత్రపక్షాల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం



**రైల్వే కోడూర్ ప్రతినిధి ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్)**
చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఎన్సిసి క్యాడెట్లకు శిక్షణలో భాగంగా సైబర్ మరియు మొబైల్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై క్యాడెట్లకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్‌లను సురక్షితంగా వినియోగించుకోవడం, బలమైన పాస్‌వర్డ్లు ఉపయోగించడం, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్యాడెట్లకు సైబర్ నేరాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు తో కలిసి క్యాడెట్లు సైబర్ మోసాల నుంచి ప్రజలను రక్షించేందుకు అవగాహన ప్రతిజ్ఞ చేశామన్నారు.

# టిడిపి శిక్షణా తరగతుల్లో పాల్గొన్న మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు



**రైల్వే కోడూరు ప్రతినిధి ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్నటువంటి చిట్వేల్ మండల అధ్యక్షులు,జనరల్ సెక్రటరీలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, జనరల్ సెక్రెటరీ మించల అనంతయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ఇస్తున్న ప్రత్యేక క్రమశిక్షణా తరగతుల్లో భాగంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఐ.టీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ చైర్మన్ షరీఫ్, గ్రామీణ,ఖాది పరిశ్రమల శాఖ చైర్మన్ కే.కే చౌదరి,ఎక్స్ ఎమ్మెల్సీ అశోక్ బాబు, రాష్ట్ర పాఠశాల చైర్మన్ కుప్పం రాజశేఖర్, ఆధ్వర్యంలో ఇచ్చిన క్రమశిక్షణ తరగతులు జరిగాయని తెలియజేశారు. శిక్షణ తరగతుల్లో భాగంగా ముస్లిం మైనార్టీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ ఢిల్లీ పెద్దల దగ్గర తెలుగువారు పడుతున్న కష్టాలను చూసి,అవమానాలను చూసి తెలుగుజాతి కొరకు స్థాపించబడ్డ పార్టీ తెలుగుదేశం పార్టీ అని,కూడు,గుడ్డ,గుడిసె నినాదంతో పేదలకొరకు స్థాపించిన పార్టీ అని తెలియజేశారు. చైర్మన్ కే.కే చౌదరి మాట్లాడుతూ గ్రామ కమిటీస్థాయి నుంచి, మండల స్థాయి నుంచి,రాష్ట్రస్థాయి వరకు ఎదగాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీకే చెల్లుబాటు అవుతుందని అందుకు తెలుగు యువత, మరియు మండల అధ్యక్షుడుగా పనిచేసినటువంటి నాకు ఈరోజు రాష్ట్రస్థాయిలో చైర్మన్ పదవిని ఇచ్చారని, మీరు కూడా కష్టపడి మంచి పదవులు పొందాలని తెలియజేశారు. మాజీ ఎం.ఎల్. సి.అశోక్ బాబు మాట్లాడుతూ మండలం నాయకులందరూ పార్టీ కార్యక్రమాల్లో కష్టపడి పార్టీనిబలోపేతం చేయాలని చెప్పారు. చైర్మన్ కుప్పం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మై. టీ.డీ.పీ యాప్ ను ఉపయోగించాలని, ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమమును ప్రజలకు ఈ యాప్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. అనంతరం కాఫీ టైం లో గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ మండల స్థాయి నుంచి ఎదిగిన నాయకులు గొప్పతనం నాకు తెలుసని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ గా కష్టపడి ప్రజలకు మేలు చేసే విధంగా వారి సమస్యలను తీర్చాలని,పార్టీకి మంచి పేరు తేవాలని చెప్పారు. అంతేకాకుండా నా యొక్క శాఖకుసంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ మండల అధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ గ్రామ కమిటీల ఏర్పాటు



**రైల్వే కోడూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
చిట్వేల్ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చెర్లోపల్లి పంచాయతీతో పాటు మాలేమారపురం పంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, గ్రామ కమిటీలు పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమని తెలిపారు. అన్ని వర్గాలు, అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే ఈ కమిటీల ప్రధాన ఉద్దేశమని, అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
అనంతరం ఎల్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జగన్మోహన్ రెడ్డి దృష్టిలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. కార్యకర్తలకు అందజేస్తున్న ఐడీ కార్డులు ఎంతో విలువైనవని, వాటి ద్వారా నేరుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డితో మాట్లాడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన వారిని వైయస్సార్సీపీ ఎప్పటికీ మర్చిపోదని, వారికి తగిన గుర్తింపు కల్పించేందుకే ఈ గ్రామ కమిటీల రూపకల్పన జరిగిందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మి, యూత్ అధ్యక్షుడు శివారెడ్డి, బీసీ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్, సర్పంచులు సుబ్రహ్మణ్యం రెడ్డి, ఈశ్వరయ్య, బాలు, గిరిబాబు రాజు, రమణారెడ్డి, పెంచలయ్య, కిషోర్, నాగేశ్వరరావు, పద్మాకర్, సుధాకర్, వెంకటనరసరాజు, దూరు చిన్నయ్య, నారాయణతో పాటు వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.




**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
సిపిఐ డోన్ మండల కార్యదర్శి నారాయణ తిమ్మాపురం గ్రామ శాఖ కార్యదర్శి రమేష్ ల పైన సీఐ ఇంతియాజ్ భాషా,ఎస్సై నరేంద్ర చేసిన దాడిని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శిరివెళ్ళ మండల సమితి ఆధ్వర్యంలో శిరివెళ్ల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూక కార్యదర్శి కామ్రేడ్ కే.భాస్కర్ అధ్యక్షత వహించారు.సిపిఐ రుద్రవరం కార్యదర్శ కామ్రేడ్ పి.బాల నరసింహులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు పోలీసు వారిని వాడుకుని సిపిఐ నాయకుల పైన దాడి చేయడం జరిగింది అధికార పార్టీ వాళ్ళకు తొత్తులుగా వ్యవహరిస్తున్న డోన్ సీఐ ఎస్ఐ ఇద్దరు కానిస్టేబుళు సిపిఐ నాయకులు స్టేషన్కు పిలిపించుకొని.విచక్షణారహిత థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైన పద్ధతి కాదని విమర్శించారు.పోలీసులు మీకు నిజంగా ధైర్యం ఉంటే మైత్రి పోలీసింగ్ అని దంబాలు పలికే మీరు వీధికో ఒక బెల్టు షాపు నడుపుతూ ప్రజారోగ్యాన్ని గ్రామాల్లో యువతను నాశనం చేస్తున్న బెల్ట్ షాపు యజమానుల పైన కేసులు వేసి దాడులు చేసి ప్రజారోగ్యాన్ని యువతను కాపాడండి అలాంటి మంచి పనులు మీరెందుకు చేస్తారు అధికారంలో ఎవరు ఉంటే వాళ్ళ మాట వినడం వాళ్ళ అడుగులకు మడుగులుద్దడం కొందరు పోలీసులకు అలవాటుగా మారింది పోలీసు వారు గ్రహించి ఇలాంటి చర్యలు వృధావృతమై ప్రజల్లో పలుచన కావద్దని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు.ఈ సంఘటపైన సమగ్ర విచారణ చేసి సీఐ ఇంతియాజ్భాషను ఎస్.ఐ.నరేంద్రను కానిస్టేబుల్ నాగరాజు ఇలా పైన చట్టపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో జి.మధు కే.పెద్దిరెడ్డి కే.పాములేటి డి.మౌలాలి జి.పెద్ద మధు యస్.రామలింగం ప్రవీణ్ మారి సుభాష్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయాలి

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆటవిక పరిపాలన కొనసాగుతున్నదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ కార్యకర్తలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు జరిగిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు కనపడుతున్నాయని రాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయాలని భూమా సూచించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదల కళ్ళల్లో ఆనందం.


**మాజి యం.యల్.ఎ.కోట్ల సుజాతమ్మ.**



**గూడూరు ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
గూడూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువ సుంకన్న బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ ఆపరేషన్ చేయించుకున్న విషయం స్థానిక పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ద్వారా తెలుసుకొని ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్లజయసుర్య ప్రకాశ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువసుంకన్న కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 84596/- వేల రూపాయల ను మంజూరు చేయించారు ఈరోజు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా కురువ సుంకన్న కుటుంబానికి చెక్కును అందజేశారు కోట్ల కుటుంబానికి కురువసుంకన్న కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు మరియు ప్రత్యేకంగా మా సమస్యను పెద్దాయన కోట్ల దృష్టికి తీసుకుపోయి మా సమస్య పరిష్కారాన్ని కృషిచేసిన చరణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఏసీ నెంబర్ చెట్టు కింద సురేష్ చెట్టు కింద నారాయణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కామినహాల్ గ్రామాని జిల్లాలో ఆదర్శంగా తీసుకోవాలి..

**-టిడిపి గ్రామ అధ్యక్షులు పరశురాముడు, దస్తగిరి**



**పత్తికొండ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
కామినల్ గ్రామా అభివృద్ధిని కర్నూలు జిల్లాలో ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ అధ్యక్షుడు పరశురాముడు దస్తగిరి లు సోమవారం ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి,పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివ ప్రసాద్ ఆదేశాల మేరకు,కామినహాల్ గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎస్.పరుశురాముడు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి విప్లవానికి నాంది పలికారు.ప్రజలే కేంద్రంగా, సమస్యలే లక్ష్యంగా, చేసుకొని మాటలకు పరిమితం కాకుండా పనుల ద్వారా నాయకత్వాన్ని చూపిస్తూ గ్రామంలో రోడ్లు,పారిశుధ్యం,మౌలిక వసతులు,ప్రజా సేవల అమలులో వేగవంతం పెంచుతూ అభివృద్ధికి పాటుపడుతున్నారు.ప్రతి ఇంటికి న్యాయం,ప్రతి మనిషికి భరోసా అనే నినాదంతో ముందుకు సాగుతు కఅభివృద్ధి పథంలో కర్నూలు జిల్లాలోనే ఆదర్శంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఆనంతరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ సోమన్న కు వినతిపత్రం అందజేశి వారు మాట్లాడుతూ గ్రామంలో 450 ఎకరాలు చెరువు హాయ కట్టు ఉంది దాని కింద కింద 800 వందల ఎకరాలు సాగు చేసుకునే భూమి ఉంది అయితే ఆయకటు కింద ముళ్ళ పొదలు కంపలు పెరగడంతో పొలాలకు నీరు అందక పంటలు పండట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అన్నారు కావున సంబంధిత అధికారులు ముళ్లపదలను తొలగించి చెరువు ఆయకటను కాపాడాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**బనగానపల్లె, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి ,ఆఫీసు సిబ్బందికి టిడిపి నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి యూనిఫాం సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసారి యల్లమ్మ, గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత చైతన్య యువజన పార్టీ కర్నూల్ జిల్లా యూత్ కన్వీనర్‌గా కప్పట్రాళ్ల మధు నియామకం

**యువత శక్తితో జిల్లాలో పార్టీ విస్తరణకు నాంది**



**రైల్వే కోడూరు ప్రతినిధి ఫిబ్రవరి 2 ( డ్రీమ్‌టైమ్స్)**
భారత చైతన్య యువజన పార్టీ కర్నూల్ జిల్లా యూత్ కన్వీనర్‌గా కప్పట్రాళ్ల మధును నియమిస్తూ పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆదివారం అధికారిక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ భావజాలాన్ని యువతలోకి తీసుకెళ్లే బాధ్యతను మధుకు అప్పగిస్తూ, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. యువత సమస్యలపై అవగాహన కలిగి, చురుకైన నాయకత్వ లక్షణాలు ఉన్న కప్పట్రాళ్ల మధుకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కర్నూల్ జిల్లాలో యువతను సమీకరిస్తూ, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు మధు కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన యూత్ కన్వీనర్ కప్పట్రాళ్ల మధు మాట్లాడుతూ, “నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు. యువతే దేశ భవిష్యత్తు. యువతను కలుపుకొని భారత చైతన్య యువజన పార్టీని కర్నూల్ జిల్లాలో బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తాను” అని తెలిపారు.
పార్టీ అభివృద్ధి, యువజన సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజాసమస్యలపై ఉద్యమాల ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.కప్పట్రాళ్ల మధు నియామకంతో కర్నూల్ జిల్లాలో భారత చైతన్య యువజన పార్టీకి కొత్త ఊపిరి వచ్చినట్లుగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. యువత శక్తిని సంఘటితం చేసి పార్టీని జిల్లాలో కీలక స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ నియామకం మైలురాయిగా నిలవనుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# డీఎస్సీకి 90 రోజులు సమయం ఇవ్వాలి

**-డిఎస్సి అభ్యర్థులు రంగస్వామి**
**-రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ ఒకే జిల్లాకు ఒకే పేపర్ కొత్త జిల్లాల ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి**




**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
సోమవారం ఎమ్మిగనూరు లో డి ఎ స్సి అభ్యర్థులుసోప్ప కూడలిలో దర్న నిర్వహించరు ఈకార్యక్రమంలో డి ఎ స్సి అభ్యర్థులు మాటలడుతు డీఎస్సీకి 90 రోజులు సమయం ఇవ్వాలని, ఈ ధర్నా ఉద్దేశించి డీఎస్సీ అభ్యర్థులు రంగస్వామి పెద్దయ్య రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డీఎస్సీ నిర్వహించడం నార్మలైజేషన్ చేయడం వల్ల నష్టపోతున్నామని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 35 వేల ఖాళీలు ఉన్నాయని పార్లమెంట్లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు పార్లమెంట్ స్పీకర్కు చెప్పడం జరిగింది గత డీఎస్సీ లో నార్మలైజేషన్ చేయడం వల్ల వేలమంది నష్టపోవడం జరిగింది డిఎస్సీ కు 90 రోజుల సమయం ఇస్తానని గతంలో విద్యాశాఖ మంత్రి గౌరవనీయులు నారా లోకేష్ గారు చెప్పడం జరిగింది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ విజయరామరాజు డీఎస్సీ వెంకట కృష్ణారెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తప్పుదోవ పట్టిస్తున్నారు ఈరోజు డీఎస్సీ చదవాలంటే కనీసం నాలుగు నెలల సమయం పడుతుంది రాష్ట్ర విద్యాశాఖ అధికారులు హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చి 45 రోజులే సమయం వల్ల సిలబస్ పూర్తికాక చాలా ఇబ్బంది పడుతున్నామని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఆలోచించి కొత్త జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వాలి ఏ జిల్లాకు ఆ జిల్లాకే డీఎస్సీ నిర్వహించాలి ప్రక్కన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారు ఒక జిల్లాకి ఒకే పేపర్ నిర్వహిస్తున్నాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఒకే జిల్లాకి ఒకే పేపర్ పెట్టడానికి వారికి నష్టమేముందని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రతి జిల్లాకి ఒకే పేపర్ కొత్త జిల్లాల ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ డీఎస్సీకి 90 రోజులు సమయం ఇవ్వాలి అదేవిధంగా డీఎస్సీ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి గారిని తొలగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు రామకృష్ణ తిమ్మప్ప రాజేశ్వరి అనూష నజీమా పాల్గొన్నారు

# సైనిక్ ఆర్ఎంఎస్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి


**-పిఎస్ఏ,ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో**
**ఆర్డీవో భరత్ నాయక్ కు వినతిపత్రం**



**పత్తికొండ ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
పత్తికొండ పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా నవోదయ కోచింగ్ సెంటర్ల పేర్లు మీద నడుపుతూ,ఫీజుల పట్టికను బహిరంగంగా పెట్టకుండా లోగుట్టుగా డబ్బులు వసూలు చేస్తున్న నవోదయ/సైనిక్ / ఆర్ఎంఎస్ కోచింగ్ సెంటర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్,(పి ఎస్ ఏ) రాష్ట్ర అధ్యక్షులు పాగంటి రాజు,సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ ల ఆధ్వర్యంలో పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ,.పత్తికొండ పట్టణ పరిధిలో కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ అనుమతులు,ట్రేడ్ లైసెన్సులు,షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ నమోదు లేకుండానే అక్రమంగా నిర్వహించబడుతున్నాయని ఫీజుల పట్టికను బహిరంగంగా ప్రదర్శించకుండా ఒక్కో తల్లిదండ్రికి ఒక్కోలా చెబుతూ డబ్బులు వసూలు చేస్తూ,సరైన రసీదులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అలాగే “నవోదయ,సైనిక్ స్కూల్లో సీటు ఖాయం”అంటూ తప్పుడు హామీలు ఇస్తూ అమాయక తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు చిన్న వయస్సు గల విద్యార్థులను భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఎక్కువ గంటలపాటు తరగతుల్లో కూర్చోబెట్టి వారి శారీరక,మానసిక ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి అక్రమ కోచింగ్ సెంటర్ల వల్ల పేద,మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని,విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అన్నారు.ప్రభుత్వానికి రావాల్సిన పన్నుల ఆదాయం కూడా నష్టం జరుగుతోందని కావున,సంబంధిత కోచింగ్ సెంటర్లపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేని కేంద్రాలను మూసివేయాలని,డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోచింగ్ సెంటర్ లను సీజ్ చేసేంతవరకు ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అజయ్, నవీన్,మహేష్, రమణ,రంగడు, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ మహోత్సవం


**బనగానపల్లె, ఫిబ్రవరి 2 (డ్రీమ్ టైమ్స్):**
మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవం వైభవంగా జరిగింది సోమవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రదోషకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్లను పల్లకి లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు



అధిక సంఖ్యలో తరలివచ్చి ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వణ అధికారి పాండురంగారెడ్డి , ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి ,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి , అర్చకులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## చివర్లో కొనుగోళ్ల జోష్.. ఒక్క శాతానికి పైగా ఎగిసిన సూచీలు



ముంబై, ఫిబ్రవరి 2 :

బడ్జెట్ దెబ్బకు కుప్పకూలిన దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్ల అండతోపాటు బ్యాంకింగ్, వాహన రంగ షేర్లకు లభించిన మద్దతుతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా బలపడ్డాయి. తీవ్ర ఒడిదుడుకుల మధ్య ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం నష్టాల్లోకి జారుకున్నది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల పవనాలతో రివ్వున ఎగిశాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 81 వేల పాయింట్లను అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 943.52 పాయింట్లు లేదా 1.17 శాతం అందుకొని 81,666.46 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ సైతం 25 వేల పాయింట్ల మైలురాయిని తిరిగి అందుకున్నది. 262.95 పాయింట్లు ఎగబాకి 25,088.40 వద్ద నిలిచింది.వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్ దెబ్బకు కుప్పకూలిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోవడం కలిసొచ్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో పవర్‌గ్రిడ్ షేరు 7.61 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు అదానీ పోర్ట్స్ 4.76 శాతం అధికమవగా, భారత్ ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టుబ్రో, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు బలపడ్డాయి. కానీ, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా యుటిలిటీ రంగ సూచీ అత్యధికంగా 2.66 శాతం బలపడగా, పవర్ 2.54 శాతం, సర్వీసెస్ 2.38 శాతం, ఎనర్జీ 1.98 శాతం, ఆటో 1.98 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.92 శాతం, మెటల్ 1.90 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు, ఐటీ, హెల్త్‌కేర్ రంగ షేర్లు మాత్రం పతనం చెందాయి.

## మరింత తగ్గిన పుత్తడి..
# రూ.10 వేలు పడిన తులం ధర

### 52 వేలు దిగొచ్చిన కిలో వెండి




న్యూఢిల్లీ,

బంగారం ధరలు మరింత దిగొచ్చాయి. వరుసగా మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన ధరలు సోమవారం రూ.1.52 లక్షలకు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు డాలర్ పతనమవడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.12,800 లేదా 7.73 శాతం తగ్గి రూ.1,52,700కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1,65,500గా ఉన్నది. గత మూడు సెషన్లలో పుత్తడి ధర రూ.30,300 లేదా 17 శాతం తగ్గినట్టు అయింది. జనవరి 29న రికార్డు స్థాయి రూ.1.83 లక్షలు పలికిన విషయం తెలిసిందే.మరోవైపు ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన వెండి అంతే వేగంతో కిందికి పడిపోయింది. కిలో వెండి ఏకంగా రూ.52 వేలు(17 శాతం) తగ్గి రూ.2.60 లక్షలకు దిగొచ్చింది. గత శనివారం వెండి రూ.72,500 తగ్గిన విషయం తెలిసిందే. గత మూడు సెషన్లలో కిలో వెండి ఏకంగా రూ.1.44 లక్షలు లేదా 36 శాతం చొప్పున పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడం, డాలర్ విలువ మరింత బలోపేతం కావడం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపుపై అనిశ్చితి నెలకొనడం ధరలు తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ వర్గాలు వెల్లడించాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,690 డాలర్లు, వెండి 77 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## మారుతి కార్లు మరింత ప్రియం!


న్యూఢిల్లీ,

మారుతి సుజుకీ కొనుగోలుదారులకు షాకివ్వబోతున్నది. కమోడిటీ ఉత్పత్తులు భగ్గుమనడంతో వాహన ధరల పెంచే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ పార్థో బెనర్జీ తెలిపారు.చిన్న కార్లపై జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతో కార్లకు ఎనలేని డిమాండ్ నెలకొన్నదని, ప్రస్తుతం సంస్థ వద్ద 1.75 లక్షల పెండింగ్ ఆర్డర్లు ఉన్నాయన్నారు. కమోడిటీ ఉత్పత్తుల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని, గ్లోబల్‌గా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు.



## బాయ్‌కాట్ నిర్ణయం మాది కాదు.. మేము ఏమీ చేయలేం..!

పదో సీజన్ టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. లీగ్ దశలో టీమిండియాతో ఆడబోమని పాక్ ప్రభుత్వం తేల్చిచెప్పడంతో ఫిబ్రవరి 15న దాయాదుల మ్యాచ్ సందేహమే అనిపిస్తోంది. ఇదే విషయంపై పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాను విలేకరులు ప్రశ్నించగా అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బాయ్‌కాట్ నిర్ణయం తమది కాదని, ప్రభుత్వం చెప్పినట్టు వినడం తప్ప ఏమీ చేయలేమని అతడు వెల్లడించాడు.భారత్‌లో వరల్డ్‌ప్ ఆడబోమని పంతం పట్టిన బంగ్లాదేశ్‌పై వేటు పడగా.. ఇప్పుడు పాకిస్థాన్ అదే తీరుగా వ్యవహరిస్తోంది. లీగ్ దశలో ఫిబ్రవరి 15న కొలంబోలో టీమిండియాతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నామని ఆ దేశం స్పష్టం చేసింది. అయితే.. ఎంచుకొని మ్యాచ్‌లు ఆడడాన్ని సహించమని పీసీబీని ఐసీసీ హెచ్చరించింది. అయినా సరే పాక్ బోర్డు మాత్రం స్పందించలేదు. వరల్డ్‌కప్ కోసం సోమవారం పాక్ జట్టు శ్రీలంకకు బయల్దేరింది. జెర్సీ ఆవిష్కరణ అనంతరం కెప్టెన్ సల్మాన్ అఘా




మీడియాతో మాట్లాడాడు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఇది మా నిర్ణయం కాదు..మేము ఏమీ చేయలేం అని బదులిచ్చాడు.వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ కీలకమే. మేము మూడు లీగ్ మ్యాచ్‌లు గెలవాలనుకుంటున్నాం. మేము ప్రపంచకప్ ఆడేందుకు వెళ్తున్నాం. అయితే.. భారత జట్టుతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనేది మా నిర్ణయం కాదు. మేము ఏం చేయలేం. మా ప్రభుత్వం, పీసీబీ ఛైర్మన్ ఆదేశాలను మేము పాటించాల్సి ఉంటుంది. మేము అదే చేస్తాం. ఇక వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ ముఖ్యమైనదే. తొలి రౌండ్‌లో మేము మూడు మ్యాచ్‌లు ఆడుతాం. మూడుకు మూడు కీలకమే. అందుకని ఈ మూడు మ్యాచ్‌లను మేము తేలికగా తీసుకోము' అని సల్మాన్ అఘా వెల్లడించాడు.


తేలికగా తీసుకున్న బీసీసీఐ

షెడ్యూల్ ప్రకారం లీగ్ దశలో భారత జట్టు ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో తలపడాలి. కానీ, ఇండియాతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాక్ ప్రభుత్వం ప్రకటించడంతో దాయాదుల బిగ్ ఫైట్ చూడాలనుకున్న కోట్లాదిమంది షాక్ అవుతున్నారు. అయితే.. బీసీసీఐ మాత్రం పాక్ ప్రభుత్వ నిర్ణయాన్ని తేలికగానే తీసుకుంది. తాము ఐసీసీ ప్రొటోకాల్ పాటిస్తామని, షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న భారత జట్టు కొలంబో స్టేడియానికి వెళ్తుందని సోమవారం బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

## ఐసీసీ ప్రొటోకాల్ పాటిస్తాం'.

### పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం..!

టీ20 వరల్డ్‌కప్‌లో భారత జట్టుతో మ్యాచ్ బాయ్‌కాట్ చేయాలని పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయం పెద్ద దుమారం రేపుతోంది. ఎంపిక పద్ధతిన మెగా టోర్నీలో పాక్ జట్టు ఆడాలనుకోవడాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) తప్పు పడుతోంది. పాక్ ప్రభుత్వం, ఆ దేశ బోర్డు తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది కూడా. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) సైతం తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించింది. తాము ఐసీసీ నిబంధనలను పాటిస్తామని.. పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ మాదిరిగా పూటకో మాట, రోజుకో విధంగా ప్రవర్తించడం తమకు తెలియదని బీసీసీఐ పేర్కొంది.స్వదేశంలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం పక్కాగా సిద్ధమైన భారత జట్టు టైటిల్ నిలబెట్టుకునేందుకు సర్వశక్తులు ఒడ్డనుంది. సన్నాహక సిరీస్‌లో విజయంతో కొండంత ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమిండియా ట్రోఫీ వేటకు



కాచుకొని ఉంది. షెడ్యూల్ ప్రకారం లీగ్ దశలో సూర్యకుమార్ యాదవ్ సేన ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో తలపడాలి. కానీ, ఇండియాతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాక్ ప్రభుత్వం ప్రకటించడం చర్చనీయాంశమైంది. దాయాదుల బిగ్ ఫైట్ చూడాలనుకున్న కోట్లాదిమంది ఒకింత షాక్ అవుతున్నారు. అయితే.. బీసీసీఐ మాత్రం పాక్ ప్రభుత్వ నిర్ణయాన్ని తేలికగానే తీసుకుంది. తాము ఐసీసీ ప్రొటోకాల్ పాటిస్తామని, షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న భారత జట్టు కొలంబో స్టేడియానికి వెళ్తుందని సోమవారం బీసీసీఐ వర్గాలు తెలిపాయి'వరల్డ్‌కప్‌లో ఫిబ్రవరి15 వ తేదీన లీగ్ దశ మ్యాచ్ కోసం భారత జట్టు శ్రీలంకకు వెళ్తుంది. ఐసీసీ ప్రొటోకాల్.. షెడ్యూల్ ప్రకారం టీమిండియా క్రికెటర్లు సాధన చేస్తారు. మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో కూడా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతాడు. మ్యాచ్ సమయానికి భారత బృందం స్టేడియానికి చేరుకుంటుంది. ఒకవేళ పాక్ జట్టు ఆడేందుకు సిద్ధంగా లేదంటే ఆ తర్వాత రిఫరీ నిర్ణయం కోసం మేము ఎదురుచూస్తాం. రిఫరీ మ్యాచ్ రద్దు చేశామని చెప్పాకే స్టేడియం నుంచి బయటకొస్తాం' అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్టు పలు కథనాలు పేర్కొంటున్నాయి.

# స్పోర్ట్స్

## భారత్ 'ఏ' ఘన విజయం.. స్కాట్లాండ్‌పై అఫ్గాన్ గెలుపు



ముంబై

మరో నాలుగు రోజుల్లో మొదలుకానున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌నకు ముందు సన్నాహకంగా సోమవారం నుంచి ఆరంభమైన వార్మప్ మ్యాచ్‌లలో భారత 'ఏ' జట్టు అదరగొట్టింది. యూఎస్‌ఏతో ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 'ఏ'.. 38 పరుగులతో గెలిచింది. ఢిల్లీ కుర్రాడు అయూశ్ బదోని సారథ్యంలో బరిలోకి దిగిన ఆతిథ్య జట్టు.. మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 238 రన్స్ చేసింది.వికెట్‌కీపర్ బ్యాటర్ నారాయణన్ జగదీశన్ (55 బంతుల్లో 104, 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతకంతో మెరువగా బదోని (26 బంతుల్లో 60 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ (38) రాణించారు. ఛేదనలో యూఎస్‌ఏ ఓడినా.. 19.4 ఓవర్లలో 200 పరుగులు చేయడం విశేషం. మరో మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్థాన్.. టోర్నీలో బంగ్లాదేశ్ స్థానాన్ని భర్తీ చేసిన స్కాట్లాండ్‌పై 61 పరుగుల తేడాతో ఓడించింది. ఆఫ్ఘాన్ 184/6 స్కోరు చేయగా స్కాట్లాండ్ 123 రన్స్‌కే ఆలౌట్ అయింది.




# మ్యాడ్ 3'కు రంగం సిద్ధం..

## కొత్త క్యాస్టింగ్‌తో 'మ్యాడ్ జూనియర్స్'గా ప్రేక్షకుల ముందుకు!

టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారుఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. గత రెండు భాగాల మాదిరిగానే యూత్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ నుంచి వస్తున్న మరో యూత్ ఎంటర్‌టైనర్ కావడంతో 'మ్యాడ్ 3' పై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. కొత్త కాస్టింగ్, కొత్త టైటిల్‌తో ఈ సినిమా ప్రేక్షకుల్లో ఎంత మేరకు క్రేజ్ సొంతం చేసుకుంటుందో చూడాలి.



# అందమే అసూయ పడేలా.. చిరునవ్వుతో మత్తెక్కిస్తున్న చిట్టి..

ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు తెరకు నటిగా పరిచయమైంది. తొలి చిత్రంతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అందం, అభియనతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. అలాగే అటు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది. ఈ అమ్మడు ఎప్పుడూ హైట్ కారణంగానే వార్తలలో నిలుస్తుంది.అటు హీరోయిన్ గా.. ఇటు స్పెషల్ పాటలతో మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు చిత్రంలో స్పెషల్ రోల్చున్నట్లు సమాచారం. ఇందులో పల్లెటూరి అమ్మాయి పాత్రలో ఫరియా కనిపించడమే కాకుండా అద్భుతమైన నటనతో మెప్పించనుందట.తాజాగా మెరూన్ కలర్ చీరకట్టులో చేతిలో గులాబీ పట్టుకుని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబోలో ఉన్న ప్లెయిన్ శారీలో కాటుక కళ్లతో మరింత అందంగా కనిపిస్తుంది ఈ అమ్మడు.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ బ్యూటీ షేర్ చేసిన బ్యూటీఫుల్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు భగవంతుడు చిత్రంలో నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది

# ఆయనే నన్ను వదిలేసి వెళ్లాడు


## బ్రేకప్ వెనుక కారణాలు వెల్లడించిన మృణాల్ ఠాకూర్ ..



స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తాజాగా నటించిన బాలీవుడ్ చిత్రం 'దో దీవానే శహర్ మే' మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా తన మాజీ ప్రేమ వ్యవహారం గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇంటర్వ్యూలో మాట్లాడిన మృణాల్ తన గత రిలేషన్‌షిప్ గురించి ఓపెన్‌గా స్పందించారు. "నేను సినిమాల్లోకి రావడం అతనికి అస్సలు నచ్చలేదు. నేను చాలా దూకుడుగా ఉంటానని, నాతో లైఫ్ కొనసాగించలేనని చెప్పి బ్రేకప్ చెప్పాడు. అయితే అతను బ్రేకప్ చెప్పినందుకు నేను బాధపడలేదు. కానీ అతని ఆలోచనా విధానంపై మాత్రం జాలి వేసింది. అలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తితో బంధం కొనసాగించడం కష్టమే" అని పేర్కొన్నారు.అంతేకాకుండా ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధమైన ఆలోచనలతో పెరుగుతారు. అది నాకు అస్సలు ఇష్టం లేదు. అందుకే విడిపోవడం మంచిదని భావించాను అంటూ తన నిర్ణయానికి కారణాలు వివరించారు. ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చకు దారి తీశాయి. ఇక గత కొద్ది నెలలుగా మృణాల్ ప్రేమ, పెళ్లి వార్తలతో తరచూ హెడ్లైన్స్‌లో నిలుస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. ఈ ఇద్దరూ త్వరలోనే వివాహం చేసుకోబోతున్నారన్న ప్రచారం కూడా సాగింది. అయితే ఈ వార్తలను మృణాల్ టీమ్ స్పష్టంగా ఖండించింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడే గానీ, అంతకంటే ఏమీ లేదని మృణాల్ తేల్చి చెప్పారు. ఇదే విధంగా టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌తోనూ డేటింగ్ రూమర్స్ వినిపించాయి. ఈ ప్రచారాన్ని కూడా ఆమె సరదాగా తీసుకున్నారు. "ఇలాంటి రూమర్స్ వినడానికి ఫన్నీగా ఉంటాయి. కొంతమంది వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నవ్వుకుంటాను. ఇవన్నీ నాకు ఫ్రీ పీఆర్‌లాంటివే" అని చమత్కరించారు.ఇదిలా ఉండగా, మృణాల్ ప్రధాన పాత్రలో నటించిన 'దో దీవానే శహర్ మే' చిత్రం ఈ నెల 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాకు రవి ఉద్యవర్ దర్శకత్వం వహించగా, సిద్ధాంత్ చతుర్వేది కీలక పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించాయి. రొమాంటిక్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంపై బాలీవుడ్ వర్గాల్లోనూ మంచి అంచనాలే నెలకొన్నాయి.

# ఓటీటీలో 'శంబాల' సంచలనం..

## 11 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాల రికార్డు





ఆది సాయికుమార్ హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రం 'శంబాల' బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన అందుకోవడమే కాకుండా ఓటీటీ వేదికపైన కూడా తన సత్తా చాటుతోంది. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం డిజిటల్ రిలీజ్ అనంతరం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ దక్కించుకుంటూ రికార్డు స్థాయి వ్యూస్‌ను నమోదు చేస్తోంది. విడుదలైన కేవలం 11 రోజుల్లోనే ఈ సినిమా 100 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించడం విశేషంగా మారింది. దీంతో చాలా కాలం తర్వాత ఆది సాయికుమార్‌కు ఒక పక్కా కమర్షియల్ హిట్ దక్కిందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.సస్పెన్స్, మిస్టరీ ఎలిమెంట్స్‌తో నిండిన ఈ చిత్రంలో కథనం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రతి సన్నివేశం ఆసక్తిని పెంచేలా తెరకెక్కించడం, అనూహ్య ట్విస్టులు, థ్రిల్లింగ్ బ్యాక్‌డ్రాప్ అన్ని కలిసి ప్రేక్షకులను స్క్రీన్‌కు కట్టిపడేసేలా చేశాయి. ముఖ్యంగా ఓటీటీ ప్రేక్షకులు మిస్టరీ థ్రిల్లర్‌లకు చూపించే ఆసక్తి 'శంబాల' విజయానికి మరింత బలం చేకూర్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్ కీలక పాత్ర పోషించగా, శ్వాసిక విజయ్, మధునందన్, రవి వర్మ, లక్ష్మణ్ మీసాల వంటి నటులు తమ పాత్రలతో కథకు బలం చేకూర్చారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన ప్లస్ పాయింట్‌గా నిలిచింది. థ్రిల్లింగ్ మూడ్‌ను ఎలివేట్ చేసే సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకుల నుంచి మంచి రివ్యూలు రావడం కూడా ఓటీటీ రన్‌కు తోడ్పడింది. ఇదిలా ఉంటే 'శంబాల' హిందీ వెర్షన్ విడుదలకు కూడా రంగం సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ చిత్రం హిందీలో అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులోకి రానుందని సమాచారం. హిందీ వెర్షన్ విడుదలైన తర్వాత ఈ సినిమాకు మరింత విస్తృతమైన ప్రేక్షకాదరణ లభించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటివరకు తెలుగు వర్షన్‌తోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను నమోదు చేసిన ఈ చిత్రం, హిందీ రిలీజ్ అనంతరం మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి 'శంబాల'ఓటీటీ వేదికపై ఆది సాయికుమార్ కెరీర్‌కు కొత్త ఊపు తీసుకొచ్చిన సినిమాగా నిలిచిందని చెప్పొచ్చు.

# హైప్ పెంచుతోన్న నాగబంధం టీజర్ అప్‌డేట్ పోస్టర్

## నిధికి రక్షణగా కోబ్రా.

పెదకాపు ఫేం విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం నాగబంధం. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రాన్ని వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15న గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నట్టు ప్రకటిస్తూ నయా లుక్ విడుదల చేశారు మేకర్స్. గుప్తనిధులు, వాటికి రక్షణగా ఉన్నట్టుగా అగ్రెసివ్ లుక్‌లో ఉన్న కోబ్రాను తాజా పోస్టర్‌లో చూడొచ్చు.నాగబంధం చిత్రంలో ఇస్మార్ట్ భామ నభానటేశ్, ఐశ్వర్య మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్, తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి, లక్ష్మి ఐరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న నాగబంధం చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు. వేసవి కానుకగా థియేటర్లలో సందడి చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి డెవిల్ తర్వాత అభిషేక్ నామా నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో వచ్చే క్లైమాక్స్ ఇదివరకెన్నడూ చూడని విధంగా ఉండబోతుందట. క్లైమాక్స్ సీక్వెన్స్ కోసం ఏకంగా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నారని... గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ కొరియోగ్రఫర్ Kecha Khamphakdee ఈ హై ఆక్టేన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నాడని ఇప్పటికే ఓ వార్త మూవీ లవర్స్‌లో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తుంది.




Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831